# మనిషి - మతం - మనుగడ

వాడవల్లి నాగేశ్వరరావు

**తూ**ర్పు తెలతెలవారుతూ ఉంది. పక్షుల కలకలారావాలు మరో రోజుకి స్వాగతం చెప్తున్నాయి. పాలబిందెలపీ కూరలబుట్టలనీ బస్తీకి జేరవేస్తున్న ఎద్దుబండ్ల సందడీ, పాలం గట్టున గొల్లపిల్లల కూనిరాగాలూ, అమ్మవారి ఆలయంలో పూజారి చదువుతున్న దేవీ స్తోత్రమూ, వీటన్నిటితోపాటు నదీతీరాన సంధ్యానుష్టానాలు ఆచరిస్తున్న కృష్ణశాస్త్రిగారి గాయత్రీ ధ్యానమూ, అగ్రహారాన్ని అన్నివైపుల్నించీ మేల్కొలుపుతున్నాయి.

సంధ్యాదికాలు ముగించి కృష్ణశాస్త్రిగారు గృహోన్ముఖులయ్యేవేళకి పూర్తిగా తెల్లవారింది. గత నాల్గైదు రోజులనించీ, ఆయన సంధ్యానుష్టానాదులు ముగించి ఇల్లు చేరేసరికి చాలా ఆలశ్యం అవుతూనే ఉంది. సర్వకాల సర్వావస్తల్లోనూ ఆయన్ననుసరించే, వారి పెద్ద కొడుకు మాధవశాస్త్రి ఈనాల్రోజుల్నించీ కనిపించట్లేదు. ఒక్కసారిగా డెబ్భైఏళ్ళ వయస్సు మీదపడినట్టుందాయనస్థితి. ఏనాడూ తండ్రినీ అగ్రహారాన్నీ విడిచి వెళ్ళని మాధవశాస్త్రి, పొరుగూరు వెళ్ళి ఇంతకాలం రాకపోవటం చూసేవారికీ ఆశ్చర్యంగానే ఉంది

శాస్త్రిగారు సహజ గంభీరమూర్తి. వేదశాస్త్రాలూ,పురాణేతిహాసాలూ, గీతోపనిషత్తులూ మొదలైన వైదిక వాఙ్మయాన్ని ఆమూలాగ్రంగా పఠించిన పండిత కుల ప్రతినిధి ఆయన. ఆయన పాండిత్యాన్ని తరచి చూడగలవారు ఆ చుట్టుపక్కల ఎవరూ లేనప్పటికీ ఆయనలోని సత్త్వగుణ విశిష్టత అందరికీ అనుభవమే. పాండిత్యం పేరుతో ఊరిలో ఏ పెద్దరికాన్నీ కోరలేదాయన. చేతనైనంతలో ఇతరులకి చేయగలిగినది చేయటం ఈయగలిగినది ఇయ్యటం వరకూ మాత్రమే వ్యక్తులతో ఆయన పరిచయాలు పరిమితమై ఉంటాయి. అందుకే ఆయన గురించి ఏ కొద్ది తెలిసినవారికైనా ఆయనపట్ల గౌరవభావమే ఏర్పడ్తుంది.

''శాస్త్రిగారూ ఒక్కరే వెళ్తున్నారు... ? మాధవుడింకా ఊరినించి రాలేదా ?'' ఎవరో అడిగారు. బదులుపలకలేదు శాస్త్రిగారు. ఆయన ఇల్లు చేరేసరికి ఎండ ఫెళఫెళలాడ్తోంది. ఇంటి గుమ్మంలో అడుగుపెడ్తూ ఉండగా, ఆయన దృష్టి వీధి మొగలో చుట్ట తాగుతూ నిలిచిన కోటేశుపై నిలిచింది. నిరంతరం నీరుకావి పంచెలు కట్టే కోటేశు ఈ రోజు పాంటూ షర్టూ తొడగటంతో వింతగా కనిపిస్తున్నాడు. వారిద్దరి చూపులూ క్షణంసేపు కలిసి విడిపోయాయి. ఆయన కనిపిస్తేనే ''దండాలు బాబూ'' అంటూ దూరం నించే నమస్కరించే కోటేశు ప్రవర్తనలో ఏదో కొత్తదనం లిప్తకాలం ఆయనకి స్పురించి అంతలోనే అంతర్ధానమైంది.

భార్యని పిలిచి తడిపంచె ఆరవేయటానికి ఇచ్చి పొడిబట్టలు కట్టుకుని వీధి వరండాలో కూర్చున్న శాస్త్రిగారికి మాధవుడు తలపుకు రావటంతో మళ్ళీ అంతస్సంఘర్షణ ప్రారంభమైంది— తనదెంతటి బలహీనమైన మనసు ? వందల పర్యాయాలు గీతాపఠనం చేసిన తనికి కూడా, ఇంతటి ఐహిక బంధచింతనేమిటి ? మాధవుడు చేసిన దాంట్లో తప్పేముంది ? ఈ ముసలి తండ్రి వయసుకి వూడిగం చేస్తూ పెద్దరికానికి ప్రణామాలు చేస్తూ భవిష్యత్తుపట్ల బాధ్యతలను విస్మరించి వాడు మాత్రం ఎంతకాలం గడపగలడు ? వాడికీ పెళ్ళైంది. ఇవాళో రేపో తండ్రి కాబోతున్నాడు. బాధ్యతలూ అవసరాలూ పెరుగుతున్నాయ్. ఇకనైనా తనదైన వ్యక్తిత్వాన్నీ ఏర్పరుచుకోకపోతే ఎలా ? అందుకే వాడి నిర్ణయంలో తప్పేమీ లేదు. తనమీది భయభక్తులతో, ఎన్నడూ ఏమీ ఎదురు చెప్పని కొడుకుని తన యిష్టంవచ్చినట్టు, వృద్ధాప్యంలో తోడుంటాడనే స్వార్ధంతో, తన సిద్ధాంతాలకీ, అభిరుచులకీ అనుగుణంగా పెంచటం... తనదే తప్పు. అసలింతకీ...

వాకిట్లో రిక్షా ఆగిన చప్పుడు శాస్త్రిగారి ఆలోచనా ప్రవాహానికి అడ్డుకట్ట వేసింది. సామానులతో లోపలికి వస్తున్న రామశాస్త్రిని చూసేసరికి ఆయనకి ఆశ్చర్యానందాలు కలిగాయి. రామశాస్త్రి ఆయన రెండో భార్య సంతానం.

''నాన్నగారూ కులాసాయేనా బాగా చిక్కినట్టు కనిపిస్తున్నారేమిటి ? ఈమధ్యేమీ సుస్తీ చెయ్యలేదు కదా ?'' వరండాలో అడుగుపెడ్తూనే ప్రశ్నల వర్షం కురిపించాడు రామశాస్త్రి.

కొడుకు గొంతు విన్న మీనాక్షమ్మ విస్మయంతో బైటకి వచ్చింది. ''ముందు ఆ ప్రయాణం బట్టలు మార్చుకురా తర్వాత అన్ని విషయాలూ మాట్లాడుకోవచ్చు'' అన్న ఆవిడ హెచ్చరికతో రామశాస్త్రి లోపలికి నడిచాడు.

మధ్యాహ్నం భోజనాల అనంతరం తను హఠాత్తుగా రావటానికి కారణం చెప్పాడు రామశాస్త్రి. ''అన్నయ్య మొన్న కృష్ణాపురం వెళ్ళినట్టు తెల్సింది. తను మళ్ళీ ఇప్పుడప్పుడే ఇక్కడికి రాలేకపోవచ్చు'' అని రాస్తూ, నన్నొకసారి యిక్కడకి వచ్చి మీ యోగక్షేమాలని అడిగిరమ్మన్నాడు. ఆ ఉత్తరం ఏదో అస్పష్టంగా ఉంది. ఎందుకైనా మంచిదని నేను వెంటనే బయల్దేరి యిక్కడకి వచ్చాను. అసలేం జరిగింది ?''

''ఇదుగో మీ అన్నయ్య కృష్ణాపురం వెళ్ళాక రాసిన ఉత్తరం. చదివితే నీకే అర్ధమౌతుంది.''

రామశాస్త్రి ఆ ఉత్తరాన్ని అందుకుని చదవసాగాడు.

''బ్రహ్మశ్రీ వేదమూర్తులైన నాన్నగారికి నమస్కరించి మాధవుడు వ్రాసేది. నేను ఈ ఉదయమే కృష్ణాపురం చేరాను. మీ కోడలు చి॥ సౌ॥ గాయత్రి ఆరోగ్యంగానే ఉంది. ఇతరత్రా ప్రధానమైన విషయాలేమీ లేనందున ఈ ఉత్తరం వ్రాయటంలో నా ఆంతర్యాన్ని విశదపరుస్తాను.

ఇటీవల చాలాకాలంనించీ నాలో ఏదో అసంతృప్తి పెరుగుతోంది. అగ్రహారంలో నిర్వ్యాపారంగా, లక్ష్యరహితంగా కాలం గడపటం పట్ల విసుగు జనించింది. మీ వృద్ధాప్యంలో మీకు శుశ్రూషచేస్తూ మీ బహుముఖ పాండిత్యాన్ని పరిగ్రహించటం వాంఛనీయమే అయినప్పటికీ, ఇల్లాలికి భర్తగా, బిడ్డలకి తండ్రిగా భవిష్యత్తులో నా బాధ్యతలని నెరవేర్చుకోవటానికి ముందు, నా వ్యక్తిత్వానికీ, సామర్ధ్యానికీ పరీక్ష పెట్టుకోవటం అవసరమనిపించింది.

ఇప్పటిదాకా ఎంత కృషి జరిపినప్పటికీ, మీ పాండిత్యంలో నాకు అబ్బింది బహు స్వల్పమే కావటం నా దురదృష్టం. బహుశా సనాతన విద్యలపట్ల నాలో అంతర్గతంగా ఉన్న వైముఖ్యమే అందుకు కారణం కావచ్చు. నా అయిష్టతను మీముందు వెలిబుచ్చేందుకు ఏనాడూ సాహసించలేకపోయాను. కాగా నాకున్న కొద్దిపాటి సంస్కృత పరిచయంతో, శ్రుత పాండిత్యంతో, అగ్రహారంలో మరోతరం జీవితాన్ని తీర్చిదిద్దడం అసాధ్యం అనిపించింది.

అందుకే నేను కృష్ణాపురం చేరాను. ఇక్కడి సంస్కృత కళాశాలలో చేరి, సంస్కృతంలో పట్టభద్రత పొందటం నా ప్రధమ లక్ష్యం. తరవాత తత్సంబంధమైనా ఏదో ఒక ఉద్యోగం వెతుక్కోవాలని ఆలోచన. అంతవరకూ అపర కర్మలని నిర్వర్తించైనా ధన సంపాదన చేయాలని నా నిర్ణయం. నా లక్ష్యమూ, దాని సాధన విధానమూ మీకు నచ్చనివే కావచ్చు. అయినా మీ ఆశీస్సులని అర్ధిస్తున్నాను. నా

యీ ప్రయత్నంలో నేను విఫలుడినైనప్పటికీ మీరు విచారించక్కర్లేదు. వైద్య వృత్తిలో రాణిస్తున్న తమ్ముడు మన కుటుంబానికి మళ్ళీ మీవలె ఖ్యాతి తేగలడు. వృద్ధాప్యంలో మీపట్ల నేను విస్మరిస్తున్న బాధ్యతని వాడు సంతోషంగా స్వీకరిస్తాడనే విశ్వాసంతోనే ఇలా వలసపోతున్నాను. పిన్నిగారికి నా నమస్కారములు... క్షంతవ్యుడు.

మాధవుడు."

అతను ఉత్తరం చదవటం ముగించాక ఆ గదిలో కొన్ని క్షణాలు నిశ్శబ్దం రాజ్యం చేసింది.

"నాన్నగారూ మీరు అన్నయ్యనికూడా నాలాగానే ఇంగ్లీష్‌చదువుల్లో పెట్టిఉంటే ఈనాడు వాడికి ఈ అసంతృప్త భావన ఉండేది కాదేమో."

నిర్లిప్తంగా నవ్వారు శాస్త్రిగారు. "ప్రతి తండ్రికీ, ఇంటి పెద్దకొడుకు తన అడుగు జాడల్లో నడిచి తనని మించినవాడు కావాలనే కోరిక ఉంటుంది. ఛాందసమేనేమో ! నేనూ అలానే ఆశించాను. ఇక ఇంగ్లీషు చదువుమాటకి వస్తే – నిన్ను వేద పాఠశాలలో చేర్చుదామని నేనంటే మీ అమ్మ నీ తరఫున పోరాడి, నిన్ను మీ మేనమామల ఊళ్ళో ఇంగ్లీషుబళ్ళో పెట్టింది.. వాడికలాటి అవకాశంలేదు... పుట్టిన పదో రోజునే తల్లిని పోగొట్టుకున్న దురదృష్టవంతుడు... !"

"నేనొకసారి కృష్ణాపురం వెళ్ళి అన్నయ్యకి నచ్చచెప్పి తీసుకురానా ?" అడిగాడు రామశాస్త్రి.

"ఒద్దు ! వాడిని మళ్ళీ నా పెద్దరికానికి బందీని చెయ్యటం నాకిష్టంలేదు. అయినా ఏదో ఒకరకంగా వాడిని మళ్ళీ ఇక్కడికి తీసుకువచ్చావే అనుకో..."

"నమస్కారం శాస్త్రిగారూ" వరండాలో ఎవరిదో గొంతు వినిపించి ఇద్దరూ అటు చూశారు.

ఆ వూరి పంచాయితీ ప్రెసిడెంటు రామిరెడ్డి, కరణమూ, మున్సబూ, ఆలయ పూజారీ, ధర్మకర్తలూ, ఇంకా ఊళ్ళో కాస్త పేరుగల ఒకరిద్దరు పెద్దలూ, ఒకరొకరూ లోపలికి ప్రవేశించారు. ఊరి పెద్దలంతా అలా ఒక్కసారిగా రావటానికి కారణాన్ని ఊహించలేక విస్మయంగా చూశారు శాస్త్రిగారు.

"శాస్త్రిగారూ విన్నారా ఈ దారుణం ?" వస్తూనే అడిగాడు రామిరెడ్డి.


"ఏమిటి...? ఏం జరిగింది ?"

"అయితే మీకింకా తెలీదన్న బాట. మొన్న రాత్రి మాలగూడెంలో అయిదు వందల మంది స్త్రీ పురుషులని మరో మతం వారు తమ మతంలోకి మార్పించారుట. నిన్నట్నుంచీ ఊరంతా ఈ విషయంమీద గగ్గోలుపడి పోతోంది. మతం మార్చుకున్న ఒక్కొక్క వ్యక్తికీ వంద రూపాయల సొమ్మూ, రెండు జతల బట్టలూ, పది కిలోల బియ్యమూ యిచ్చారుట. మనం ఈ దుష్ప్రయత్నాలని ఇలా సాగనివ్వరాదు. మనం త్వరపడకపోతే ఇలాటి మతం మార్పిళ్ళు మన మతం మనుగడకే ప్రమాదంగా పరిణమిస్తాయి" ఆవేశంగా అన్నాడు రామిరెడ్డి.

ఆ ఉదయం కోటేశులో తను చూసిన కొత్తదనానికి అర్థమేమిటో అప్పుడే అవగతమయ్యింది శాస్త్రిగారికి. "సరే ఇప్పుడు ఏం చెయ్యాలని, నిర్ణయించారు ?"

ఆలయ ధర్మకర్త ఒకరు గొంతు సవరించుకున్నారు. "అయ్యా మొన్నటి సంఘటన తర్వాత ఊళ్ళో ఉద్రేకాలు పెచ్చు పెరుగుతున్నాయి. ఆ విషయం గురించి జిల్లాకలెక్టరుకీ ప్రభుత్వంలోని ఇతర ముఖ్య వ్యక్తులకీ టెలిగ్రాములు పంపించాము. రెండు మూడు రోజులలో ఇక్కడికి ప్రముఖ రాజకీయనాయకులూ, పీఠాధిపతులూ విచ్చేసి మతాంతరీకరణని ఖండిస్తూ హిందూ ధర్మ విశిష్టత గురించి అందరికీ అవగతమయ్యేలా ప్రచారం చేస్తారు. ఈలోగా ఊరి పెద్దలంతా ఒకసారి ఆ మాల గూడెంలో పర్యటించి, మతం మార్చుకున్నవారు తిరిగి మన మతంలోకి వచ్చేటట్టు నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తారు. ఈ యావత్తు కార్యక్రమంలో భాగంగా ఈ రెండు మూడు రోజులూ గూడెంవద్ద రామాలయం అరుగుమీద మీరు గూడెం ప్రజలకి అర్థమయ్యే రీతిలో మన మత విశిష్టత గురించి ప్రసంగాలు చెయ్యాలని మా మనవి. క్లిష్టమైన మత విషయాలు అందరికీ సులభ గ్రాహ్యంగా చెప్పగల బాధ్యతని మీరు మాత్రమే నిర్వర్తించగలరని మా అభిప్రాయం. ఇక మీ అంగీకారమే మిగిలి ఉంది"...

శాస్త్రిగారు ఏమీ బదులు చెప్పలేదు.



## ఇదిమీకు చాలాఉపయోగం

మీకు "వ్యవహారదర్శిని" అనేతెలుగుపుస్తకం చాలాఉపయోగం.అందులో ఆస్తికొన్నా అమ్మినా తీసుకోవలసిన జాగ్రత్తలు,వ్యాపార,పరిశ్రమలకెలాంటిలైసెన్సులు తీసుకోవాలి,అన్నిమతాల వివాహ,విడాకుల నిబంధనలు స్త్రీపురుషుల ఆస్తిహక్కులు,పెద్దవారితో ప్రమాదంరాబోతే పోలీసురక్షణకు ఎవరికెలావ్రాయాలి,ఇండ్లస్థలాలకెలా దరఖాస్తు పంపాలి,లాడ్జింగుల్లో వ్యభిచారనిరోధరూల్సు,వాటినుంచి రక్షణవివరాలు,మీరుతెలుసుకోదగిన అనేక చట్టాలవివరాలు,నోట్లు,దస్తావేజులు,ఒప్పందాలు,పిటీషన్లు,ఫిర్యాదులు ఉత్తరాలు ఎలావ్రాయాలి,వాటివివిధ నమూనాలు అందున్నాయి.సుమారు 300 పేజీలపుస్తకం.ధర రూ॥12.వి.పి.పోష్టుఖర్చు రూ॥3.అదనం.దేశసేవ ప్రచురణలు,నెం.2,ఇందిరానగరు,వెంగలరావునగరు టాంకుసమీపాన హైదరాబాదు-500890కు,మీఉపయోగానికి వ్యవహారధర్మిని పుస్తకం ఒకటి వి.పి.పోష్టుద్వారా మీకు పంపించమనినేడే ఉత్తరంవ్రాయండి





నూతన యవ్వనం పొందండి ! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.


"క్యాంపులు" :— ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

### డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,


సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, *గుడివాడ*-521301 ★ ఫోన్స్ : 522 & 540.



## రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి.



వెుదటి బహుమతి
రాజదూత్ మోటార్ సైకిల్ లేదా రు. 9000/- నగదు.



రెండవ బహుమతి
టూ-ఇన్-వన్ స్టీరియో లేదా రు. 4000/- నగదు.

110 కాన్సొలేషన్ బహుమతులు

(i) ఏటన్ మిక్సర్ గ్రైండర్, తగ్గింపు ధర రు. **300**/- లేదా
(ii) ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ రు. **220**/- లేదా

ఈ ప్రకటన ధ్యేయం అమ్మకాలను పెంచటం.



ఈ క్రింద మూడు వరుసల్లో, ఏ పక్కనుంచి కూడినా 57 వచ్చే విధంగా 15 నుంచి 23 వరకే అంకెలను వాడేం.

**18+23+16= 57 ఉదాహరణకి**

**17 19 21**

**22 15 20**

మీరు చేయవలసిందల్లా : ఇదే విధంగా ఎటు చూసినా 60 వచ్చే విధంగా మూడు వరుసల్లో 16 నుంచి 24 వరకూ అంకెలను వాడాలి.

నిబంధనలు :

ఒక కుటుంబం నుంచి ఒకే ఒక ఎంట్రీ మాత్రమే అంగీకరిస్తాం. ఫలితాలు తెలవగానే విజేతలకు తెలియబరుస్తాం. యాజమాన్యం వారిది తుది నిర్ణయం. మీ ఎంట్రీలను 10 రోజుల్లో పంపండి. మీ చిరునామాను ఇంగ్లీషులోగాని, హిందీలోగాని మాత్రమే వ్రాయండి.

**PRIMIER ELECTRONICS**
**Post Box No. 2715, Karol Bagh, New Delhi-5**


## మనిషి-మతం-మనుగడ

అప్రయత్నంగానే ఆయనలో అంతర్విమర్శ ప్రారంభమైంది. ఆ క్షణంలో ఆయన మనోఫలకంపై ఒక వంక మాధవుడూ, మరోవంక కోటేశూ ప్రత్యక్షమయ్యారు. పెద్దరికం పేరుతో మాధవుడి అభిరుచుల్నీ అభిప్రాయాలనీ, తానిన్నాళ్లూ అణగదొక్కాడు. సహించినంత కాలం సహించి, ఈనాటికి, కుటుంబం నించి వేరుపడి దూరమయ్యాడు మాధవుడు. కోటేశుకీ మాధవుడికీ తేడా ఏముంది ? మతం అంటే ఏమిటి ? అదొక బృహత్కుటుంబంకాదా? ఒక కుటుంబంలా మెలుగుతూ సహోదర ప్రేమ చూపవల్సిన తన మతంవారే, కులంపేరుతో అంటరానితనాన్ని ఆపాదించి అవమానిస్తే, ఆ కుటుంబం నించి బైటకి నడిచాడు కోటేశు. మతం ...

"శాస్త్రిగారేదో దీర్ఘాలోచనలో పడినట్టున్నారు...?" రామిరెడ్డి హెచ్చరికతో తన ఆలోచనలకి స్వస్తిచెప్పి బదులు పలికారు, శాస్త్రిగారు.

"పెద్దలందరికీ నా నమస్కారం. నా నిస్సహాయతకి నన్ను క్షమించాలి. హిందూమతం విశిష్టత గురించీ, పరమోత్కృష్టత గురించీ నాకు తెలియకకాదు. ఇంతటి మహోత్కృష్టమైన మతమూ నేడు శాపగ్రస్త అయిందేమో అనే నా భీతి. మతం అంటే యోగం అనీ, కలిపి ఉంచేది అనీ అర్థం. కానీ మనమేంచేస్తున్నాం ? మతం పేరిట, కులాలుగా విడివడి, సాటిమనిషిని అంటరాని వాణ్ణిగా అవతలకి తరుముతున్నాం. అవమానాలకి గురిచేస్తున్నాం. ఒక్క కుటుంబంలోని సభ్యులైన సహోదరులే పరస్పర గౌరవం కొరవడినప్పుడు రక్తసంబంధాన్ని తెంచుకుని వేరుపడటం మనం చూస్తున్నాం. ఇక మతమనే ఈ విశాల కుటుంబంలో, అవమానాలకీ అన్యాయాలకీ గురి అయిన వారు, సమానత్వంతో స్వాభిమానంతో మనుగడ సాగించేందుకు మరో మతంలోకి తరలిపోయారంటే ఆ తప్పు వారిది కాదు వారిని అంటరాని వారిగా వెంటపడి తరిమిన ఈ అగ్రజులదే ... ఏదోరకంగా వారిని మభ్యపెట్టి మళ్లీ ఇటువైపు గీత దాటించినా, వారికి సభ్య ప్రపంచంలో సమాన గౌరవం లభిస్తుందని హామీ యివ్వగల వారేరీ ? ... అందుకే ఇటువంటి సంఘటనలు ఒకటి రెండు పునరావృతమైతే అది హిందూమతాన్ని నిజంగా ప్రేమించే వారిలో క్రియాత్మకమైన పరివర్తనని తెస్తుందనీ, అర్హతలేని పెద్దరికాన్నీ పెత్తనాన్నీ ప్రదర్శించేవారికి హెచ్చరిక అవుతుందనీ విశ్వశిస్తున్నాను. మీ సూచనపట్ల నా అనంగికారాన్ని ఇంతకంటే వివరంగా చెప్పలేను. సెలవ్ ! "

చేతులు జోడించి వినమ్రంగా వారందరికీ నమస్కరించి అక్కణ్ణించి నిష్క్రమించారు శాస్త్రిగారు. ★